శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బీరాపేరుపై ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



**సంగం ఆగష్టు 17 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని బీరాపేరు వంతెనపైన వస్తున్న ఇసుకలారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సంగం రైతులు పొలాలలోకి వెళ్లాలంటే బీరాపేరు ఒక్కటే మార్గమని వారు తెలిపారు.ఇసుక టిప్పర్లు అధిక లోడ్లు వేసుకొని వస్తుండడంతో బ్రిడ్జికి ప్రమాదం పొంచి వుందని వారు తెలిపారు.ఏమాత్రం బ్రిడ్జి కూలిపోతే పొలాలలోకి ఆరు కిలోమీటర్లు తిరిగి పోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జి మీద 50 టన్నుల లోడు వేసుకొని టిప్పర్లు వెళుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకుంటే త్వరలో భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



**ముత్తుకూరు, ఆగస్టు17, ప్రభాతవార్త:** మండలంలోని నల్లబోతులవారిపల్లె గ్రామంలో ఒమైనర్ బాలికకు వివాహం చేయాలని నిర్ణయం కావడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు బుదవారం గ్రామానికి చేరుకొని ఆవివాహాన్ని అడ్డుకున్నారు.గ్రామానికి చెందిన ఒక మైనర్‌బాలికకు తన బంధువైన యువకుడితో బుదవారం సాయంత్రం ఎఎస్.పేటలో వివాహం చేయడానికిఏర్పాట్లు చేసుకున్నారు.ఈవిషయం పోలీసులకు తెలియడంతో ఎస్.ఐ బాలమహేంద్రనాయక్ తన సిబ్బందితో కలసి గ్రామానికి చేరుకొని వివాహప్రయత్నాలను ఆపివేశారు.బాలిక తల్లిదండ్రులను తహసిల్దార్ ఎదుట హాజరుపరచి కౌన్సిలింగ్ ఇచ్చారు.వివాహం జరిపితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తల్లి,దండ్రులకు తెలియజేశారు.ఈసందర్భంగా ఎస్.ఐ బాలమహేంద్రనాయక్ మాట్లాడుతూ బాల్యవివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు.చదువుకోవలసిన వయస్సులో ఆడపిల్లలకు వివాహంచేసి ఇబ్బందులకు గురిచేయవద్దని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి,ఐ.సి.డి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో జాబ్‌మేళా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త** నెల్లూరు అయ్యప్పగుడి సమీపంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో గురువారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి అందెల సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీన్‌లామ్ సౌత్ లిమిటెడ్, అపోలో హోమియో హెల్త్‌కేర్, ఫ్యాషన్‌ఫ్యాక్టరీ, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఆసక్తి, అర్హత కలిగిన యువతకు తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. 18 నుండి 28 సంవత్సరాలలోపు వయస్సు కలిగి టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ విద్యార్హత కలిగిన వారు ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొన్న సురేష్‌కుమార్ జాబ్‌మేళాకు హాజరయ్యేవారు ఎన్‌సీఎస్ పోర్టల్‌లో నమోదు చేసేందుకై ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

# శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలకు విశేష స్పందన





**నెల్లూరురూరల్, ఆగష్టు17 ప్రభాతవార్త** నగరంలోని ఎసిస్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థానములు, విపిఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తోన్న శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలకు బుధవారం భక్తుల నుండి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుండి భక్తులు వైభవోత్సవాల్లో పాల్గొనేందుకు బుధవారం తరలివచ్చారు. వైభవోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తకోటికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమయిన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి నిత్యసేవలు, కైంకర్యాలను సమాన్య ప్రజానీకానికి ఉచిత దర్శనభాగ్యం కల్గించే ఉద్దేశ్యంతో శాస్త్రోక్తంగా తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో శ్రీవారి వైభవోత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో శ్రీవారిని దరి ్శంచుకుని తరించేలా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరివిగా ఏర్పాట్లు జరిగాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్యూలైన్లను తీర్చిదిద్దారు. నిర్వాహకులు వేమిరెడ్డి దంపతులు దగ్గరుండి మరీ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు సాగుతున్నారు.

**శాస్త్రోక్తంగా సహస్ర కలశాభిషేకం:** సుప్రభాతసేవ, తోమాలసేవ, కొలువు, అర్చన, నివేదన, శాత్తుమొర, సహస్ర కలశాభిషేకం, వీధి ఉత్సవం, కైంకర్యం, ఏకాంతసేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సహస్ర కలశాభిషేక కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. టిటిడి ప్రధానార్చకులలో ఒకరయిన వేణుగోపాలదీక్షితుల ఆధ్వర్యంలో వేదపండితులు సహస్ర కలశాభిషేక కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తూర్పు ముఖంగా భోగశ్రీనివాసమూర్తిని, ఉత్తరాభిముఖంగా ఉత్సవమూర్తులను ఉంచి మూలమూర్తి నుండి భోగశ్రీనివాసమూర్తికి పట్టుదారం కట్టి ఉంచారు. వెయ్యి కలశాల వివిద పరిమళ ద్రవ్యాలతో స్వామివారిని అభిషేకించారు. భక్తులు శ్రీవారిని దర్శించుకుని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని రాజ్యసభసభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వేమిరెడి ప్రభాకరరెడ్డి, ఎల్‌ఎసి ఎస్వీ టెంపుల్ అధ్యక్షులు వేమిరెడి ్డ ప్రశాంతిరెడ్డి, కార్యనిర్వహణాధికారి ఎ.వి.ధర్మారెడ్డి కోరారు.

**తోమాలసేవలో మంత్రి కాకాణి:** రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ఆచార్య ఎనీ ్జ రంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి విష్ణువర్ధనరెడ్డితో కలసి వైభవోత్సవాల్లో భాగంగా తోమాలసేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. వారిని వేమిరెడ్డి దంపతులు దుశ్శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ, వైభవోత్సవాలను ఐదు రోజులపాటూ వేడుకగా నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు విరివిగా దేవదేవుని దర్శించుకుని తరించాలని కోరారు, ఏడేళ్ళ తరువాత ఉత్సవాలను నగరంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన వేమిరెడ్డి దంపతులను ఈసందర్భంగా అభినందించారు.

**అందుబాటులో శ్రీవారి లడ్డూలు:** భక్తులకు శ్రీవారి లడ్డూలు అందుబాటులో ఉంచారు. తిరుమలలో మాదిరిగానే ఒక్కో లడ్డూను రూ.50లకు భక్తులకు అందజేస్తున్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దర్శనానంతరం భక్తులకు చిన్నలడ్డూలను ఉచితంగా అందిస్తున్నారు. అంతేకాకుండా బక్తులకు బెల్లం పొంగలి, పులిహోర, కట్టె పొంగళి, దధ్యోదనం ప్రసాదంగా అందిస్తున్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:** వైభవోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఆధ్యాత్మిక ప్రవచనాలు, చిన్నారుల సంప్రదాయ నృత్యాలు, భక్తిగేయాలాపనలు, అన్నమయ్య సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. టిటిడి ఇ.ఓ ధర్మారెడ్డి, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ, ఎవిఎస్వో నారాయణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

## జిల్లాలో మీతిమీరిపోతున్న పోలీసు దురాగతాలు



**నెల్లూరు ఆగస్టు 17, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో పోలీసుల అరాచకాలు మితిమీరిపోతున్నాయని, పోలీసులు కొడుతున్న దెబ్బలకు అమాయకుల ప్రాణాలు పోతున్నాయని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు. బుధవారం నగరంలోని జీజీహెచ్‌లో వెంకటాచలం మండలం, ఎగువమిట్ట గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ పోలీసుల చేతిలో దెబ్బలు తిని చికిత్స పొందుతున్న ఆయనను సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తన ఇంటి పక్కన స్థలం విషయంలో పోలీసుస్టేషనుకు కంప్లయింట్ ఇచ్చేందుకు వచ్చిన వ్యక్తిని పట్టుకుని విచారించకుండానే అతనిని చితకబాదడం ఏమిటని ఆయన ప్రశ్నించాడు. వెంకటాచలంలో ఎస్సై కలిముల్లా కారణంగా ఇద్దరు ముస్లిం యువకులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఒక గిరిజన యువకుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని, కాకాణి ఆయన్ని తీసుకెళ్ళి పొదలకూరులో పెట్టుకుంటే ఒక దళితుడు ప్రాణాలు బలితీసుకున్నాడని ఆవేదన వ్యక్తంచేశాడు. మట్టిపాడు మండలంలో ఎస్సై ఒక గీత కార్మికుడు, ఇక దివ్యాంగుడి ప్రాణాలను బలిగొన్నారని దుయ్యబట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొదలైన ఈ సంస్కృతి జిల్లా అంతా వ్యాపిస్తుండడం బాధాకరమని చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. వైసీపీ నేతలు ఒక కుటుంబానికి వివాదానికి సంబంధించి దాంతో సీఐ జగన్మోహన్‌రావు, ఎస్సై నాంచారయ్యలు విచక్షణా రహితంగా కొట్టడం దుర్మార్గమన్నారు. ట్రిపుల్ ఆర్ సినిమాలో లాగా ఎన్టీఆర్‌ని తరహాలో చంద్రని దారుణంగా కొట్టడంతో ఆసుపత్రి పాలైయ్యాడన్నారు. మొన్న ఉదయగిరి.నారాయణను ఎస్సై కరిముల్లా కొట్టిన దెబ్బలకు చనిపోయాడని గుర్తుచేశాడు. తప్పు చేసి ఉంటే కేసు నమోదు చేయండి లేదా కోర్టులో హాజరు పరచండి అంతేకాని అమాయకులను అనవసరంగా కొట్టొదొన్నారు. జిల్లావ్యాప్తంగా పలువురు పోలీసులు దారుణాలకు పాల్పడుతుంటే ఎస్పీ చేతులు ముడుచుకుని కూర్చోవడం సరికాదన్నారు. నెల్లూరు ఎందరో ఎస్పీలుగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఎస్పీని ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రశాంతతకు మారుపేరు అయిన ఈ జిల్లా పోలీసుస్టేషన్లు యమకూపాలుగా మారిపోతుంటే చూస్తూ ఊరుకుంటారా డీజీపీ అని ప్రశ్నించాడు. ఈ దుర్మార్గాలను చూస్తూ ఊరుకోమని త్వరలోనే రోడ్డెక్కి తాడోపేడో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించాడు. నాయకులు బొమ్మి.సురేంద్ర, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, జి.రాజాయాదవ్, ఎస్.సురేష్‌రెడ్డి, కందిరాజు.వెంకటసుబ్బరాజు, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు స్వాగతం పలికిన డిడి

**నెల్లూరుటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ నెల్లూరుజిల్లా పర్యటనకు రావడంతో ఆయనకు సాంఘిక సంక్షేమశాఖ నెల్లూరు ఉపసంచాలకులు ఎం.రమాదేవి బుధవారం స్వాగతం పలికారు.నెల్లూరు జాతీయ రహదారి మీదుగా వెంకటాచలం మండలం పర్యటనకు వెళుతున్న సమయంలో డిడి నెల్లూరు చేరుకున్న విక్టర్ ప్రసాద్‌కు స్వాగతం పలికారు.

## అన్ని శాఖలకు తలమాణికంగా రెవెన్యూశాఖ



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 16 ప్రభాతవార్త** రెవెన్యూశాఖ ఇతరశాఖలకు తలమాణికంగా వుండాలని..ప్రజలకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు రెవెన్యూ డివిజన్‌కు సంబందించి సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా గృహనిర్మాణం..పీఎంఈవై గ్రామీణ పథకం..చుక్కలభూములు..రీసర్వే..స్పందన వినతులు. ఏపీ సేవా సర్వీస్‌లు తదితరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూశాఖ ఇతర శాఖలకు తలమాణికంగా వుండాలన్నారు. రెవెన్యూశాఖపై ప్రజలకు సదభిప్రాయం కలిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలన్న ఆయన పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. అలాగే ఈ-క్రాప్ నమోదు చేయడంలో గతంలో జరిగిన అవకతవకలకు ఆస్కారం లేకుండా పక్కాగా చేయాలన్నారు. ఈ ప్రక్రియలో రైతుల బయోమెట్రిక్ తీసుకోవాలన్న చక్రధర్‌బాబు ఇందుకు సంబంధించిన రోజువారీ పంపాలన్నారు. ఇక ఓటర్‌కార్డుతో ఆధార్ అనుసంధాన ప్రక్రియ నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలన్న కలెక్టర్ తహసీల్దార్లు ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. ఇక గృహనిర్మాణాలకు సంబందించి లక్ష్యసాధన దిశగా గృహనిర్మాణశాఖ ఉద్యోగుల పనితీరు వుండాలన్నారు. ఇప్పటికీ గ్రౌండింగ్ చేయని ఇళ్లను వారం రోజుల్లో పూర్తిచేయాలన్న చక్రధర్‌బాబు ఆ గృహాల నిర్మాణం సెప్టెంబర్ చివరినాటికి బిఎల్ స్థాయి దాటాలన్నారు. ఇక పట్టా తీసుకొని ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టని వారికి నోటీసులు జారీచేసి ఆయా పట్టాలను రద్దు చేయాలన్నారు. ఓటీఎస్ పథకానికి సంబందించి మరణించిన వారి విషయంలో నిబందనల మేరకు వారి వారసులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పిఎంఈవై గ్రామీణ పథకంలో పొజిషన్ సర్టిఫికేట్ అందజేసే ప్రక్రియలో నిర్లక్ష్యం చూపవద్దన్న కలెక్టర్ ప్రతి స్థాయిలోనూ రెవెన్యూ ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇక స్పందనకు వస్తున్న అర్జీలలో సగానికిపైగా రెవెన్యూశాఖవేనన్న ఆయన సమస్యలను పరిష్కరించకుండా దరఖాస్తులను మూసివేయడం తగదన్నారు. ఒక సమస్య మరలా మరలా వస్తుందంటే సంబందిత అధికారులు సక్రమంగా పనిచేయడం లేదనే అర్ధమన్నారు. భవిష్యత్తులో రెవెన్యూ అధికారులపై ఫిర్యాదులు వస్తే క్రమశిక్షణాచర్యలు తీసుకొనేందుకు వెనుకాడేది లేదన్నారు. కాగా ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో వెంకటనారాయణమ్మ, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, డిపిఓ ధనలక్ష్మి, డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, సర్వేల్యాండ్‌రికార్డ్సు ఏడి హనుమాన్‌ప్రసాద్ ,తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేస్తే చిల్లర అంటావా

**నెల్లూరు ఆగస్టు 17, ప్రభాతవార్త-వైద్యం** అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా ఇళ్ళు కూలగొట్టి ఆడ, మగ, పిల్లాపాపలు అనేది చూడకుండా జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతవాసులను రోడ్డున పడేసి వారికి నిలువ నీడలేకుండా వారి ఇంటి సామాన్లు మార్చుకునేందుకు కూడా డబ్బులు లేకపోతే ఇంటికి రూ.2వేలు తన సొంత నగదును అందిస్తె దానిని చిల్లర వేశాడని అనిల్‌కుమార్ అనడం అతని తీరుకి అసహ్యమేస్తోందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మండిపడ్డాడు.

బుధవారం నగరంలోని వెంకటేశ్వపురంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనీల్ దుర్మార్గంగా ఇళ్ళను కూలగొట్టి వారికి కనీసం సాయం అందచేయలేదని, ఆర్ధికసాయం చేసిన వారిని కూడా చిల్లర పడేశాడని అనడం అతని తలబిరుసు తనానికి నిదర్శమని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వంలో రెండుసార్లు వరదలు వస్తె నువ్వు ఒక్క పైసా కూడా సాయం లేదని గుర్తుచేశాడు. అనిల్ కుమార్ కళ్ళు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడన్నారు. ఇలాంటి అవినీతిపరుడికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జహీర్, బాబు, వెంకటేశ్వర్లు, రఫీద్, జె.సుధీర్, సాజిద్, కువ్వారపు.బాలాజీ, టి.సుజన్, మంజు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ కుటుంబానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని బంధం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త** వైఎస్ కుటుంబానికి..వ్యవసాయరంగానికి విడదీయరాని బంధం వుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిళధ వ్యవసాయ కళాశాలలు..వ్యవసాయ పరిశోధనాకేంద్రాలు..కృషి విజ్ఞానకేంద్రాలలో రూ. 36 కోట్ల రూపాయలతో నిర్మించిన 13 నూతన భవనాలను మంత్రి బుధవారం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానం నుండి వర్చువల్ విధానంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ కుటుంబానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం వుందన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి..నేటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి అమలులోకి తీసుకొచ్చిన జలయజ్ఞం సత్ఫలితాలిస్తోందన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాజు మంచివాడైతే ప్రకృతి సహకరిస్తుందనికి నేటి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే నిదర్శనమన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల దేశంలో 31వ స్థానంలో వున్న ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు 11వ స్థానానికి చేరుకుందన్న మంత్రి రానున్న రోజులలో మొదటిస్థానానికి చేరుకొనేందుకు కృషిచేయడం జరుగుతోందన్నారు. పరిశోధన. బోధనపై తమ ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందనన కాకాణి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. రైతులకు అండగా వుంటూ ఆధునిక సాంకేతిక పద్దతులు..పరిశోధనలు వారికి అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్ళు..గిట్టుబాటు ధరల విషయంలో వున్న కొద్దిపాటి లోపాలను సరిదిద్ది రైతులకు మేలు చేసే కార్యక్రమాలను ప్రభుత్వం త్రికరణశుద్ధిగా అమలుచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా సాగునీటి కొరత లేకుండా చూస్తున్నామన్న కాకాణి చిరుధాన్యాల సాగుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకై రూ. 400 నుండి రూ. 500 కోట్ల మేర భారం పడుతున్నప్పటికీ ప్రభుత్వం రైతుల నుండి మద్దతు ధరలకు ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. ఓవైపు వినియోగదారుడిపై భారం పడకుండా..మరోవైపు రైతు నష్టపోకుండా చూస్తున్నామన్నారు. రైతు సంక్షేమ పథకాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందన్న ఆయన ఇందులో భాగంగానే డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టను తిరిగి 70 శాతం సబ్సిడీతో ప్రారభించామన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి రైతుభరోసాకేంద్రానికి అనుసంధానంగా ఒక గోడవున్ నిర్మించనున్నామన్నారు. ఇక రైతుల కట్టాల్సిన భీమా ప్రీమియమ్‌ను ప్రభుత్వమే భరిస్తోందన్న మంత్రి ప్రకృతి వైపరీత్యాలు సంబవించి రైతులు పంట నష్టపోతే తిరిగి పంటలను సాగుచేసుకొనేందుకు సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడంతోపాటు ఆ పంట సీజన్‌లోనే నష్టపరిహారం అందజేస్తున్నామన్నారు. ఇక నూతన వంగడాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు దృష్టిసారించాలన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి పంట మార్పిడి విధానం రైతుకు..పొలాలకు శ్రేయస్సు అయిన నేపథ్యంలో ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, కృషివిజ్ఞానకేంద్రం డైరక్టర్ డాక్టర్ ఎల్‌ప్రశాంతి. జిల్లా వ్యవసాయ పరిశోధనాస్థానం అధిపతి యు.వినీత, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ మహేశ్వరుడు, మార్కెటింగ్ ఏడి అనిత, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, ఏపిఎంఐపి పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 16వేల ఎకరాలకు నీటి పారుదల



**చేజర్ల,ఆగస్ట్17,ప్రభాతవార్త:** ఈ ఏడాది 16వేల ఎకరాలకు నీటి పారుదలను అందివ్వనున్నట్లు ఎపిఎంఐపి పిడి బి.శ్రీనివాసరావ్ పేర్కొన్నారు. చేజర్ల మండలం ఆదూరుపల్లి రైతు భరోసాకేంద్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ సూక్ష్మ నీటి పద్ధతిద్వారా 16వేల ఎకరాలకు నీటిని అందిస్తామని ఆయన తెలిపారు. రైతులు నేరుగా నీటిని పంటలకు కట్టడం వలన కాలువలన్నీ తడిసి నీరు వృథా అవుతుందన్నారు. దీంతోపాటు కాలువల్లో గడ్డి పెరగడం, దాన్ని తీయించడానికి మళ్ళీ ఖర్చు చేయాల్సి ఉంటుంది.నీటి పొదుపు , ఖర్చుల ఆదా కోసం సూక్ష్మనీటి పారుదల కోసం రైతులకు అవసరమైన పరికరాలను సబ్సిడీపై అందజే స్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులకు సంబంధించిన పత్రాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 12వేల ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్యం కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీటన్నింటికి అనుమతులు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎపిఎంఐడిసి బాలాజిరెడ్డి , జిల్లా కోఆర్డినేటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ఆకస్మిక మృతితో కళాశాల మూసివేత



**బిట్రగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎ.ఎస్.రావు ఆకస్మిక మృతితో బుధవారం కళాశాల యాజమాన్యం ఆయన మృతికి సంతాపకంగా కళాశాలను మూసివేశారు. గత నెల రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఓ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి మృతి చెందారు.

## జెడ్పీ హైస్కూలులో ఇసుక డంపింగ్‌ను ఆపాలి



**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** కావలి పట్టణ జిల్లా పరిషత్ హైస్కూలులో ఇసుక డంపింగ్‌ను చేశారని, ఇక్కడి నుంచి ఈ ఇసుకను ఎత్తివేయాలని సిపియం కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. బుధవారం జెడ్పీ హైస్కూలు ధ్వంసమైన గేట్లను, ఇసుక డంపింగ్‌ను సిపియం పార్టీ నేత లు పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని కలిసి వివరాలు అడిగారు. అనంతం పెంచలయ్య మీడియాతో మాట్లాడారు. కావలి పట్టణంలో ప్రధాన సెంటర్‌లో ఒకే ఒక జెడ్పీ హైస్కూలు వుందన్నారు. ఈ హైస్కూలులో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు దాదాపు 250 మంది విద్యార్థులు చదువు కుం టున్నారన్నారు. ఈ హైస్కూలులో నాడు-నేడు పనుల సాకుతో దాదాపు 4 వేల టన్నుల ఇసుక డంపింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారన్నారు. పెద్దపెద్ద టిప్పర్లు, లారీలు ఇసుకతో రాకపోకలు సాగించడం వల్ల విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం వుందన్నారు. విద్యార్థుల చదువులకు ఇది ఒక పెద్ద ఆటంకమన్నారు. ఈ హైస్కూలు ఆవరణంలో ఎంఇవో, డివైఈవో కార్యాలయాలు కూడా వున్నాయన్నారు. హైస్కూలుకు, కార్యాలయాలకు రాకపోకలకు ఒకే ప్రధాన గేటు వుందన్నారు. విద్యార్థులు రాకపోకలు ఈ గేటు గుండానే సాగించాలన్నారు. ఇసుక లారీలు కూడా ఈ గేటు ద్వారానే వెళ్లాలన్నారు. ప్రధాన గేటు దిమ్మెల్ని ఈ ఇసుక లారీలు ధ్వంసం చేశాయన్నారు. విద్యార్థులు చదువుకునే సరస్వతి నిలయంలో ఇసుక డంపింగ్‌లు ఏమిటని ఆయన అధికారుల్ని ప్రశ్నించారు. ఇసుక డంపింగ్‌లను వెంటనే నిలిపివేయాలని ఈ ఇసుకను మరొక చోటకు తరలించాలని పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈఇసుక డంపింగ్ బాగోతంపై నిఘా పెడతామన్నారు. నాడు-నేడుకు వాడుతున్నారా, ఈ సాకుతో అక్రమ వ్యాపారానికి శ్రీకారం చుడుతున్నారా అన్న విషయాలపై ఆరా తీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం, మధుసూదన్‌రావు, డివైఎఫ్ఐ నాయకులు మోతే సాయి, చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోలో భోజనశాల ప్రారంభం



**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన భోజనశాలను డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడారు. కార్మికుల సౌకర్యం కోసం భోజనశాలను ఏర్పాటు చేశామన్నారు. విధి నిర్వహణలో వున్న డ్రైవర్లు, కండక్టర్లు గతంలో డైనింగ్ హాలు సౌకర్యం లేకపోవడంతో బస్సులలో భోజనం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వెంటనే బస్టాండ్‌లోని ఒక గదిని డైనింగ్ హాలుగా మార్చి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణానికి తరలి రండి

**కలిగిరి, ఆగష్టు17, ప్రభాతవార్త;**ఉదయగిరిలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతశ్రీలక్ష్మీన్నారాయణస్వామివారి కళ్యాణ మహోత్సవమునకు ప్రతిఒక్కరూ తరలి రావాలని ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి, ఉదయగిరి వైసిపి ప్రచార కార్యదర్శి శాంత కుమారి తెలిపారు. బుదవారం కలిగిరిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యంఎల్‌ఏ ముక్యఅతిదిగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలిగిరిలోని 3,4వ వార్డుల్లో తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలుగురించి అడిఇ తెలుసుకున్నారు. చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల22సోమవారం సాయంత్రం7గంటలకు ఉదయగిరిలోని అన్న పూర్ణనగర్‌లో శ్రీస్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవము జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి గరిమెళ్ల బాలక్రిష్ణప్రసాద్, హయగ్రీవాచార్యులు, శ్రీధర వెంకటేశ్వరశర్మ తదితరులు హాజరౌతారని ఉదయగిరి నియోజక ప్రజలకూడా ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు సిద్దు



**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** కావలి జనసేన పార్టీ, మెగా ఫ్యామిలీ అభిమాని యం.వి.సిద్దు ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడుతూ పేద వారికి అండగా నిలుస్తారని మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్‌తెలిపారు. తామిద్దరం ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడులో మహాసేన 5వ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న యం.వి.సిద్దును మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్ ప్రశంసించారు. పోరాట పటిమ గల యువనాయకుడు సిద్దు నాయకత్వం వర్ధిల్లేలా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో సిద్దు చేస్తున్న సేవల్ని తెలియజేశారు. పవనన్న అన్నంబండి ద్వారా 49 రోజులుగా పేదవాళ్ళకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నారని సిద్దు చెప్పడంతో అందరి ప్రశంసలు అందుకున్నారు.

## కుట్టు మిషన్ వితరణ అభినందనీయం



**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలో సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రానికి గడ్డం మల్లికార్జునరెడ్డి కుట్టు మిషన్‌ను వితరణ చేయడం ఎంతైన అభినందనీయమని వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. బుధవారం గడ్డం మల్లికార్జునరెడ్డి తన తండ్రి భక్తవ త్సలరెడ్డి 11వ వర్ధంతిని పురస్కరించుకొని కుట్టు మిషన్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో డాక్టర్ బెజవాడ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద మహిళల స్వయం ఉపాధి కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రానికి కుట్టు మిషన్ వితరణ చేయడం ఎంతో సంతోషమన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బుర్లా రఘుకుమా ర్‌రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యస్.ప్రసాద్‌రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## 19న లక్ష కుంకుమార్చన

**నెల్లూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త-హరనాథపురం** శ్రావణమాసం పురస్కరించుకొని ఈనెల 19న నెల్లూరు పప్పులవీదిలోని శ్రీప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో సీతా..సువర్చల అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి హేమచంద్రరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిహెచ్ ఎక్స్‌పోర్టుకు చెందిన హరిగోపాల్‌రెడ్డి, వరుణ్‌కుమార్, హరీష్, సుజిత్‌లు ఉభయకర్తలుగా వ్యవహరించే ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అమ్మవార్ల పాదాల వద్ద వుండే రవిక, పసుపు, కుంకుమ, గాజులు అందజేయడం జరుగుతుందన్నారు.

## జనసేన కావలి పట్టణ నూతన కమిటీ

**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** జనసేన పార్టీ కావలి పట్టణ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా పొబ్బా సాయి విఠల్, ఉపాధ్యక్షుడుగా గాదే నాగార్జున, గాదంశెట్టి రవి, ప్రధాన కార్యదర్శులుగా తోట శరణ్, రావుల హేమ, షేక్ అబ్దుల్ నయీమ్, లింగం వెంకటాద్రినాయుడులు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా మహ్మద్ తాసిఫ్, తెలప్రోలు నాగార్జున, మామిడ్ల ఆనంద్, అల్లా భవానీ, బెల్లంకొండ మస్తాన్, వాలేటి లక్ష్మీ వెంకట ప్రవీణ్‌కుమార్‌లు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా పిల్లెల వెంకట కిషోర్, వనంశెట్టి చంద్రశేఖర్, అద్దంకి హరి, గుంటుపల్లి కృష్ణయ్య, భవన్ సాయిరాంబాబు, కామిశెట్టి మురళీకృష్ణ, మద్దెల రజనీకుమార్, పిట్టు భువనేశ్వరరావు, పలిచర్ల అమృతరాజ్‌లు ఎంపికయ్యారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ చెన్నారెడ్డి మనుక్రాంత్ నూతన కమిటీని ప్రకటించారు.

## లింగసముద్రం చేరిన ప్రచార జాత

**లింగసముద్రం, ఆగష్టు 17, ప్రభాతవార్త** వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాతా బుధవారం నాడు లింగసముద్రం మండలం చేరుకుంది. వెంగళపురం, పెంట్రాల, రాళ్లపాడు ప్రాజెక్టు, చీమలపెంట, అన్నెబోయినపల్లి గ్రామాలను పర్యటించారు. ఈ జాతాలో సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎం.మోహన్‌రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.వెంకటేశ్వర్లు, పలు సభలలో మాట్లాడారు.

## ఆటోను ఢీకొన్న కారు- ఆరుగురికి గాయాలు

**సంగం ఆగష్టు 17 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటున్న ఆటోను వేగంగా వస్తున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో 6 మందికి గాయాలు అ య్యాయి. సంఘటన జరిగిన వెంటనే 108 వాహనంలో క్షత గాత్రులను బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించారు. దువ్వూ రు నుండి వ్యవసాయ కూలీలను తీసుకొని చెన్నూరుకి వెళు తున్న ఆటో పెట్రోల్ బంకులో పెట్రోల్ పట్టించుకొని రోడ్డుపైకి వస్తున ్న సమయంలోవేగంగా వస్తున్న కారు ఆటోను ఢీకొనడం తో ఆటో బోల్తా కొట్టింది. ఆ సమయంలో పది మంది ఆటోలో వున్న బాధితులు తెలిపారు. 6 మందికి గాయాలు కాగా వారిని వైద్యశాలకు తరలించారు. సంగం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్మార్ట్‌కార్డులు పంపిణీ



**వింజమూరు, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:** వింజమూరు సచివాలయ పరిధిలో పనిచేస్తున్న ఎంఎస్‌కెలకు బుధ వారం హాపీ ఇండెక్స్ స్మార్ట్ కార్డులను ఎంపిడిఒ స్వరూపరాణి పంపిణీ చేశారు. ఈకార్డు వలన వైఎస్ ఆర్ భీమా పథకంలో భాగంగా ఎవరైనా కుటుంబ పెద్ద మృతిచెందినా వారి కుటుంబానికి తక్షణ సాయం 10 వేల రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సెలవుదినాల్లో కూడాపంపిణీ చేసేందుకు ఈ కార్డు ఎంత గానో మహిళా సంక్షేమ కార్యదర్శులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా సంక్షేమ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహనా సదస్సు



**వింజమూరు, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:** మాదకద్రవాల వినియోగం వలన కలిగే అనర్థాల పై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ ఎం.బాలకృష్ణ బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. వింజమూరు మండలం చాకలికొండ ఉన్నతపాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు సెబ్ సిఐ బాలకృష్ణ వివరించారు. గంజాయి, బాంగా, తంబాకు, సారాయి, హెరాయిన్ తదితర మత్తుపదార్థాలను వినియోగించడం వలన శరీరభాగాలు చెడిపోయి మరణానికి దగ్గరవుతారన్నారు. విద్యార్థులు విద్యార్థిదశలో మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కలిగి వీటికి దూరంగా ఉంటూ చక్కగా విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు ఇలాంటి మాదకద్రవ్యాలకు అలవాటుపడితే వారికి వారి పిల్లలు వీటి వలన కలిగే అనర్థాలను తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోలి బోయిన రమేష్‌యాదవ్, ఉపాధ్యాయులు టి.విజయకుమారి, టి.సీతామహలక్ష్మి, ఎం.లక్ష్మీప్రసన్న , బి.కృష్ణ మూర్తి, నజియాహసీనా, గుణశేఖర్ , రామిరెడ్డి ,వ్యాయామ ఉపాధ్యాయుడు వెలుగోటి కృష్ణ పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలకు తరలి రండి

**వింజమూరు, ఆగస్ట్17, ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్లలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనర్శింహస్వామి ఆలయంలో జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకలకు భక్తులకు వేలాదిగా తరలి రావాలని పాలకమండలి చైర్మెన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలోని సంతాన వేణుగోపాలస్వామికి ప్రాతఃకాల సమయాన అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు పరంకుశం సత్యనారాయచార్యుల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. యశోదకృష్ణ యాదవ భక్త బృందం కార్యనిర్వాహకులు గా ఉంటారని ఆలయ ఇఒ మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. కావున పరిసర ప్రాంతాల్లోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని , స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని వారు కోరారు.

## పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పత్రిక ఆవిష్కరణ

**జలదంకి, ఆగస్టు17, ప్రభాతవార్త:**జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాళెంలో నూతనంగా నిర్మితమైన గ్రామదేవత పోలేరమ్మ తల్లి ఆలయంలో విగ్రమప్రతిష్ట చేపట్లనున్నట్లు నిర్వాహక కమిటి బుదవారం ప్రకటించింది. గ్రామ దక్షిణపు చివార్లలో చేపట్టిన ఆలయం తుది మెరుగులు దిద్దుకుంది. ఈమేరకు విగ్రహప్రతిష్ఠతో పాటు శీతాలమ్మ తల్లి ,గమిడి రాళ్ళు వంటికార్యక్రమాలు ఈనెల 20వతేదీ నుంచి 22సోమవారం వరకు చేపట్టనున్నట్లు వారు తెలియజేశారు. దీనిక సంబందించిన ఆహ్వానపత్రికను ఆవిష్కరిం చారు. ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలోభక్తులు పోల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఇరవైన చుక్కలభూములపై ప్రత్యేక గ్రీవెన్స్

**బిట్రగుంట, ఆగస్టు17, ప్రభాతవార్త:** బోగోలు మండల తహసిల్‌దార్ కార్యాలయంలో ఈనెల20వ తేదీన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చుక్కల భూములు, నిషేదిత భూములజాబితా నుండి తొలగించేందుకు దరఖాస్తు చేసుకున్న భూయజమానుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్‌దార్ లక్ష్మీ నారాయణ తెలిపారుకావున ధరఖాస్తు చేసుకున్న వారు వారి పూర్తిరికార్డులతో ఉదయం పదిగం టల నుంచి సాయంత్రం ఐదు గంటలలోగా కార్యాలయానికి విచ్చేసి ఆదారాలు సమర్పించాలని ఆయన కోరారు.

## పేద విద్యార్థులకు 20 శాతం సీట్లు



**కోవూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :** విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు కల్పించేలా యాజమాన్యాలు చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ అన్నారు. కోవూరు లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబంలోని పిల్లలు వారి నివాసానికి ఒక కిలోమీటర్ పరిధిలోని నచ్చిన ప్రైవేట్ పాఠశాలలో 1 తరగతి ప్రవేశానికి ఆఫ్‌లైన్‌లో వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలు ఈ విద్యాసంవత్సరం నుంచి తప్పనిసరిగా 25 శాతం ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత సీట్లు కేటాయించాలని తెలిపారు. దీనికి సంబంధించి ఇతరవివరాల కొరకు మండల విద్యాశాఖ కార్యాలయంలో గానీ, ప్రైవేట్ పాఠశాలలో గానీ తల్లిదండ్రులు సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, సీఆర్‌పీలు ఉన్నారు.

## 20న చుక్కలభూములపై రెవెన్యూ సదస్సులు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభతవార్త** చుక్కల భూములకు సంబంధించి నెల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాలలో ఈనెల 20 రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో చుక్కలభూముల సమస్య పరిష్కారానికై స్పెష ల్‌డ్రైవ్ నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా నెల్లూరు రెవె న్యూ డివిజన్‌కు సంబంధించి ఈనెల 20న రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్న జేసీ డివిజన్‌లోని అన్ని తహసీల్దార్ కార్యాల యాలలో ఈ సదస్సులు జరుగుతాయన్నారు. ఉదయం 10.30 గంటలకు మొదలయ్యే ఈ సదస్సులలో చుక్కల భూములకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. స్వీకరించిన దరఖా స్తులలో నిబంధనలకు అనుగుణంగా వున్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని జేసీ పేర్కొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



**చేజర్ల, ఆగస్ట్17, ప్రభాతవార్త:** చేజర్ల మండలం నాగులవెలటూరులో గురువారం సాయంత్రం నిర్వహించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పారిశ్రామికవేత్త వేలూరు కేశవచౌదరి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలకర్లతో మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు , మాజీ జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి రావి పెంచలరెడ్డిలు కార్యక్రమానికి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

## వైఎస్సార్ ఫోషన్ యాప్‌లో వివరాలను నమోదు చేయాలి

**ఉలవపాడు రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త** మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైఎస్సార్ పోషణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పీసీ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఈ వైఎస్సార్ పోషన్ యాప్‌లో ఆన్‌లైన్‌లో గర్భవతులను, పాలిచ్చు తల్లులను చిన్న పిల్లలను ఎంటర్ చేయాల్సిందిగా కందుకూరు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.ప్రియా సూచించారు. ఉలవపాడు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి స్పెషల్ డ్రైవ్ విషయాలను తెలియజేశారు. వైద్యాధికారి కే.శ్రీనివాసులు, ఎంపీహెచ్ఓ పి.లక్ష్మీ నారాయణ, పీహెచ్ఎన్ వి.సీతారాములు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 ఇసుక ట్రాక్టర్లు సీజ్



**కోవూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జమ్మిపాలెం ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 11 ట్రాక్టర్లను బుధవారం తెల్లవారుజామున ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ తమ సిబ్బందితో కలిసి దాడులు చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన ఈ ట్రాక్టర్లను కోవూరు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

## అల్లూరు సిపియం కార్యాలయంలో కార్మికుల సమావేశం




**అల్లూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త** అల్లూరు సిపియం పార్టీ కార్యాలయంలో కార్మికుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పారిశుధ్య కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దశల వారీగా పోరాటాలు చేయడం వల్ల 21 వేల రూపాయల వేతనాన్ని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఇది కార్మికుల ఐక్యత విజయమన్నారు. 2020 జనవరి నుండి అల్లూరు నగర పంచాయతీగా ఏర్పడిన నాటి నుండి పారిశుధ్య కార్మికులకు పెరిగిన వేతనాన్ని అప్పటి నుంచి చెల్లించాలని ఆయన తెలిపారు. వీటితో పాటు పారిశుధ్య కార్మికులకు అవసరమయ్యే పరిశుభ్రత వస్తువులను అందించాలని కోరారు. ఆప్కాస్‌లో వున్న కార్మికుల్ని 60 సంవత్సరాలు నిండిన వారిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని దీనివల్ల కార్మికులు నష్టపోతారన్నారు. కార్మికులు ఐక్యతగా వుండి పోరాటాలు సాగించాలని కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్మికులు ర్యాలీగా బయలుదేరి నగర పంచాయతీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి పి.భాస్కర్, ఎస్.కె.రషీద్, విజయలక్ష్మి, నగర పంచాయతీ కార్మికులు తిరుపాల్, శీనయ్య, ముక్తయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మి, రాజేశ్వరమ్మ, తిరుపతమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన బిజెపి నాయకులు



**మర్రిపాడు, ఆగస్ట్17, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ హేమంత్‌కుమార్‌ను, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నాగమణిలను బుధవారం మండల బిజెపి అధ్యక్షులు కంది మల్లిఖార్జునరెడ్డి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి నూనె హజరత్ యాదవ్, బిజెపి జనరల్ సెక్రటరీ సయ్యద్ మస్తాన్, బిజెవైఎం మండల అధ్యక్షులు తిరుపతినాయుడులు అధికారులను గౌరవప్రదంగా కలిసి శాలువాలు కప్పి బొకెలను అందజేశారు.

## ధాన్యం డబ్బులిప్పించాలంటూ వినతి



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త** జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సి న డబ్బులు...ట్రాన్స్‌పోర్టు..హమాలీల కూలీలు ఇప్పించాలని కోరుతూ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి బుధవారం విజయవాడలో రాష్ట్రపౌర సరఫరాలసంస్థ మేనేజింగ్ డైరక్టర్ వీరప్యాండన్‌కు వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు కేటాయింపుల విషయంలో ప్రతి ఏటా నెల్లూరుజిల్లాకు అన్యాయం జరుగుతోందని ఆ వినతిపత్రంలో పేర్కొన్న ఆయన జి ల్లాలో మొదటిపంట 20 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంటే అందులో ప్రభుత్వం కేవలం 3 లక్షల టన్నులను మాత్రమే కొనుగోలు చేస్తుందన్నారు. అరాకొరాగా కొన్న ఈ ధాన్యానికి కూడా సకాలంలో డబ్బులు చెల్లించడంగానీ, రవాణాచార్జీలు..హమాలీల కూలీ డబ్బులు ఇస్తున్న దాఖలాలు లేవన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబందించి ఆగస్టు నెల పూర్తికావస్తున్నా పూర్తిగా రైతులకు డబ్బులు చెల్లించలేదన్న కోటిరెడ్డి ఏటా ఇదేవిధంగా వుంటుండడంతో పంట పండించేందుకే జిల్లాలో రైతులు ముందుకురాని పరిస్ధితి ఏర్పడుతోందన్నారు. తాజాగా జిల్లాలోని జలాశయాలు నీరు పు ష్కలంగా వున్న నేపథ్యంలో 4.5 0 లక్షల ఎకరాల సాగుకు అనుమతినిచ్చినా కేవలం 70 వేల ఎకరాల్లోనే రైతులు పంట సాగుచేశారన్నారు. రైతులకు సంబంధించి ముఖ్యమంత్రి చెప్పేది ఒకరకంగా క్షేత్రస్థాయిలో జరిగేది మరో రకంగా వుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్న కోటిరెడ్డి జిల్లాలో జూలై నెలలో రైతులు తోలిన ధాన్యానికి నేటికీ ట్రక్‌షీట్లు జనరేట్ కాలేదన్నారు. ఇక చిన్న చిన్న కారణాలతో రైతుల ఖాతాల జమ అయిన డబ్బు వెనక్కి వెలుతోందన్న ఆయన ఆయా సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని జిల్లాలో పంటలసాగుకు రైతులు ఆసక్తిగా ముందుకువెళ్లేలా చూడాలని చిరసాని కోటిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గ్రావెల్, మట్టి మాఫియాలపై విచారణ జరపాలంటూ ఆందోళన



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త** సర్వేపల్లి రిజర్వాయర్‌లో జరుగుతున్న గ్రావెల్, మట్టి మాఫియాలపై రాష్ట్రస్థాయి విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేత, నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ బుధవారం నెల్లూరులోని జలవనరులశాఖ కార్యాలయం వద్ద ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రిజర్వాయర్ నుండి 25 వేల క్యూబిక్‌మీటర్ల మట్టి తరలింపుకు అనుమతులు తీసుకొని ఇప్పటికే 4 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారన్నారు. అనుమతుల ముసుగులో గ్రావెల్‌మాఫియా భారీగా మట్టిని తరలించి రూ. లక్షల రూపాయలు దోచుకుతింటోందన్నారు. పర్యావరణానికి హాని కలిగించేలా జరుగుతున్న ఈ ప్రక్రియను అడ్డుకోవాలని..ఈ కుంభకోణంలో రెవెన్యూ, పోలీస్‌శాఖల పాత్రలపై విచారణ జరిపించాలని..రాష్ట్రస్థాయి విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని మిడతల రమేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన వినతిపత్రాన్ని జలవనరులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజుకు అందజేశారు.

## 29న వీఆర్ పీజీ సెంటర్‌లో జాబ్‌మేళా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఈనెల 29న నెల్లూరులోని వీఆర్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి విజయవినీల్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని అర్హత ఆసక్తి కలిగిన యువతకు తమ కంపెనీలో ఉపాది అవకాశాలు కల్పిస్తారన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు కలిగి 19 నుండి 32 సంవత్సరాల లోపు వయస్సున్నవారు ఈ జాబమేళాలో పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొన్న ఆయన మరిన్ని వివరాలకు 7382391116, 9381265558 నెంబర్లను సంప్రతించాలన్నారు.

## 22/3 సచివాలయంలో ఈ-శ్రమ్ నమోదు

**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని భక్తవత్సలనగర్, కెఎన్ఆర్ ఉన్నత పాఠశాల వెనుక ప్రాంతంకు సంబంధించి 22/3 సచివాలయంలో ఈ-శ్రమ్ నమోదుకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆగస్టు 17 నుంచి 18వ తేది వరకు మరొకసారి అవకాశం కల్పించిందని బుధవారం సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డ్రైవ్ ద్వారా అసంఘటిత కార్మిక రంగాల్లో పని చేసే శ్రామికులకు ఉచిత బీమా నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వార్డు కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నమోదుకు కార్మికుల ఆధార్, వారి ఫోన్ నెంబర్ కచ్చితంగా తెచ్చుకోవాలన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వంకు అనూహ్య స్పందన



**బిట్రగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని ముంగమూరు పంచాయతీలోని సాంబశివపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ లబ్ధిదారుల నుండి సూచనలు, సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ముంగమూరు పంచాయతీలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ముంగమూరు పంచాయతీలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దాదాపుగా 90 శాతం మేరకు అందరికి అందుతున్నాయని ఇంకనూ వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన వారికి వారి అర్హతను ప్రామాణికంగా తీసుకొని అధికారులతో మాట్లాడి సాంకేతిక సమస్యల్ని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. మండలంలో ముంగమూరు ఎంతో ఆదర్శమైన గ్రామమని అటువంటి గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రజల నుండి సలహాలు, సూచనలు పార్టీలకు అతీతంగా అందజేయాలని కోరుతున్నానన్నారు.మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, హౌసింగ్ ఎఇ వెంకటయ్య, ఇన్‌చార్జ్ ఎంపిడివో గోవిందరావు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి




**ముత్తుకూరు, ఆగస్టు17,ప్రభాతవార్త:** రెవెన్యూ సమస్యలపైన అర్జీదారులు కార్యాలయాలకు వస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆర్.డి.ఒ మలోల అన్నారు.ముత్తుకూరు తహసి ల్దార్ కార్యాలయానికి నెల్లూరు ఆర్.డి.ఒగా భాధ్యతలు చేపట్టినతర్వాత మొదటి సారిగా ముత్తుకూరు రావడం జరిగిం ది.కార్యాలయంలో వి.ఆర్.ఒలతో సమీక్షనిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి కష్టపడి ఈస్తాయికి రావడం జరిగిందని మన వృత్తిని దైవంగా భావించి సమస్యలపై వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని వారిని కార్యాల యాలచుట్టూ తిప్పుకోవడం సరైందికాదన్నారు.ఆయనవెంట తహసిల్దార్ మనోహర్‌బాబు,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసులు,ఆర్.ఐ స్వప్న,వి.ఆర్.ఒలు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో 95 సచివాలయాలకు 80సచివాలయాలు పూర్తి



**కలిగిరి, ఆగస్టు17, ప్రభాతవార్త;** ఎక్కడా లేని విదంగా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రభుత్వం 95 సచివాలయాలను ప్రారంభించగా జిల్లాలోనే ఉదయగిరి నియోజకవర్గంలో 80 సచివాలయాలను పూర్తిచేసి ప్రారంబించడం జరిగిందని ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు.గడపగడపకు మన ప్రభుత్వంకార్యక్రమంలో బాగంగా కలిగిరి మండలంలో రెండవ రోజు పాల్గొన్నారు. ఈసందర్బంగా రు. 40లక్షలరూపాయలతో నూతనంగా నిర్మించిన కలిగిరిబిట్1 సచివాలయాన్ని బుదవారం మేకపాటి ప్రారంబోత్స వం చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో మేకపాటి మాట్లాడుతూదేశంలో ఏముఖ్యమంత్రి చేయని సాహసోపేతమైన నిర్ణయాలుమన ముఖ్యమంత్రి ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ప్రజలముంగిటకే ప్రభుత్వ శేవలు చేయాలనే తలంపుతో గ్రామ సచివాలయ వ్యవస్తను ఏర్పాటు చేసి ప్రజలచేత మన్ననలు పొందుతున్నారన్నారు. ఇందులో బాగంగానే మన ఉదయగిరి నియోజకవర్గానికి 95 సచివాలయాలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సచివాలయవ్యవస్తపై ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన రాష్ట్రానికి తమ ప్రతినిదులను పంపుతున్నారన్నారు.ప్రజల అవసరాలు తెలుసుకొని వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రిని ప్రజలు మరువరాదన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌ని మరలా ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గడపగడపకు కార్యక్రమంలో ప్రజలుఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ఈఆదరణ 24 ఎన్నికల్లో గెలుపుకు సుభసూచికమన్నారు. ఉదయ గిరి వైసిపి ప్రచార కార్యదర్శి శాంత కుమారి,కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటంర వీంద్రారెడ్డి, బొల్లినేని వెంకట సత్యం,సర్పంచి రాగి దివ్య, ఉపసర్పంచి పాలూరి కొండారెడ్డి, సానా శ్రీనివాసులు రెడ్డి,పాపన అంకిరెడ్డి, డిఇ సుబ్బారెడ్డి, తాసిల్దారుక్రిష్ణప్రసాద్,యంపిడిఓ కళాదర్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణితో ఎమ్మెల్యే మేకపాటి భేటీ




**నెల్లూరురూరల్,ఆగస్టు17 ప్రభాత వార్త** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డితో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి భేటీ అయ్యారు. నగరంలోని డైకస్‌రోడ్డు మంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఇరువురు మర్యాదపూర్వకంగా కలిశారు. అభివృద్ధి, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.

## జెండా ఊపి ఛలో విజయవాడను ప్రారంభించిన అబ్దుల్ అజీజ్





**నెల్లూరు ఆగస్టు 17, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర రాజధాని విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో నారా.లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ వ్యాపారస్తుల ఆత్మీయ సమావేశానికి రూరల్ నియోజకవర్గ వాణిజ్య విభాగం నాయకులు నగరంలోని హరనాథపురంలోని అబ్దుల్‌అజీజ్ నివాసం వద్ద నుండి అనేక రకాల వాహనాల్లో తరలివెళ్ళారు. రూరల్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బిల్లుపాటి.రవి ఆధ్వర్యంలో వాణిజ్య విభాగ నాయకులు వెళ్తున్న వాహనాలకి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ తెలుగుదేశం పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు, రూరల్ నియోజకవర్గ వాణిజ్య విభాగ నాయకులు భారీగా తరలివెళ్ళారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు



కోవూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త : కోవూరు మండలం కొత్తూరులో ఉన్న జిల్లా కేంద్రీకృత వీర్య సేకరణ కేంద్రంలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి 5 లక్షలు, అదే విధంగా శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణానికి మరో 5 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని బుధవారం డీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్ , డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్యకు అందజేశారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,తదితరులు ఉన్నారు.







## అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు



**కోవూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాయని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం కాలనీ, శ్రీనివాస పురం గిరిజన కాలనీ , గంగవరం పట్టణంలో బుధవారం గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ఎంతగానోయ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందజేసిన పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని పరిశీలించేందుకు ఇది ఒక వేదికగా ఉపయోగపడిందన్నారు. కేవలం ఒక చిన్న గ్రామమైన గంగవరం పంచాయతీకి ఈ మూడేళ్ల కాల వ్యవధిలో 8.23 కోట్ల మేర ప్రభుత్వ పథకాలు అందాయంటే పెద్ద పంచాయతీలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. ఇదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన అశయమన్నారు. అంతకుముందు గంగవరం గ్రామ పొలిమేరలో ఎమ్మెల్యేకు కర్పూర హారతులు, పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ ఎస్ నరసింహులురెడ్డి, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలా ప్రకాష్, ఏఈ జగదీష్, గృహ నిర్మాణ శాఖ ఏఈ అశోక్‌కుమార్ సింగ్, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వరలింగం, ట్రాన్స్‌కో డీఈ సతీష్, ఈవోపీఆర్డీ కల్పన, గంగవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ జి. మోషా, ఎంపీటీసీ సభ్యురాలు సుమిత్రమ్మ, పార్టీ నేతలు కె. ప్రసాద్, జగదీష్, నల్లపరెడ్డి రాజేంద్రకుమార్ రెడ్డి, రాహీన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## లూజ్ ఆయిల్ అమ్మకాలను అడ్డుకోవద్దు



**నెల్లూరురూరల్, ఆగస్టు17 ప్రభాతవార్త** లూజ్ ఆయిల్ అమ్మకాలను అడ్డుకోవద్దని ఎడిబుల్ ఆయిల్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి కోరారు. సంబంధిత వ్యాపార సంఘ నేతలతో కలసి బుధవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి విడదల రజనిని మంగళగిరి ఎపిఐఐసి భవన్‌లో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో వంటనూనె లూజ్ అమ్మకాలను యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కేవలం ప్యాకెట్ ఆయిల్ అమ్మకాలు మాత్రమే చేయాలన్న నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా చిన్నవ్యాపారులతో పాటూ చిన్న మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విన్నవించారు. అందుకు సానుకూలంగా మంత్రి స్పందించారని, వ్యాపారులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారని వివరించారు. రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ డీల ర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటహరినాధ్,కోశ్శాధికారి వరచక్రపతి తదితర వ్యాపార సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో హర్షద్ ప్రతిభ



**విడవలూరు ఆగష్టు 17 ప్రభాతవార్త** కృషి ఉంటే మనుషులు బుషులవుతారు అనే సామెతను వేటగిరి హర్షిత్ అనే యువకుడు నిజం చేశాడు. విడవలూరు మండలం తుమ్మగుంటపటేల్ గ్రామానికి చెం దిన వేటగిరి హర్షత్ అనే యువకుడు తిరుపతి శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చేసి సాఫ్ట్‌వేర్ కంపెనీలో నెలకు 50 వేలు జీతం సంపాదిస్తున్నాడు.అయితే ఆవిద్యార్ధికి ఉద్యోగం నచ్చక వ్యవసాయం చేయాలన్న సంకల్పం కలిగింది.దీంతో హర్షత్‌కి చింత వెంకటరామిరెడ్డి ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకున్నా డు. వెంటనే చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి తన సొంత ఊరైన విడవలూరు మండలం పటేల్‌నగర్‌కి వచ్చి తండ్రితో మాట్లాడాడు.చింత వెంకటరెడ్డి లాగా ప్రకృతి వ్యవసాయం చేస్తానని చెప్పాడు. తండ్రి కూడా అంగీకరించాడు.మొదట రెండు ఎకరాలతో వ్యవసాయం ప్రారంభించాడు. ప్రస్తుతం పది ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాడు.కేవలం మట్టి నీళ్లతోనే 10 రోజులకు ఒకసారి క్రిమికీటకాల సంహార చీడపీడల కోసం ఆముదం మందుచల్లుతాడు.ఎటువంటి రసాయనిక మందులు లేకుండా వ్యవసాయాన్ని పండించాడు. అనంతరం తాను పండించిన పంటను వరికోత కోసిన తరువాత చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు బియ్యం చేసి పంపాంచాడు.రాష్ట్రంలోనే పలువురు రైతులు హర్షద్ వద్దకు వచ్చి ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసు కుంటున్నారు.ఈమద్య జిల్లా కలెక్టర్ కూడా చింతల వెంకటరామిరెడ్డి గురించి తెలుసుకున్నారు.కడపజిల్లా పులివెందలలో జరిగిన ప్రకృతి వ్యవసాయం గురించి సదస్సులో సిఎం జగన్‌తో కూడా బేటి అయి ఈప్రకృతి వ్యవసాయం గురించౌఇ హర్ష ద్ చర్చించారు.భవిష్యత్తులో రసాయనిక మందులు లేకుండా కేవలం ప్రకృతి వ్యవసాయం చేయాలని చేసే విధంగా కృషి చేస్తున్నట్లు హర్షద్ తెలిపారు.రైతులదరు హర్షద్‌ను ప్రశంసి స్తున్నారు.

## సచివాలయాల వ్యవస్థకు మంచిపేరు తేవాలి




**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియంకు మంచి పేరు తెచ్చేలా సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కావలి పట్టణం పాతవూరు శివాలయం వీధిలో వున్న క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణమండపంలో బుధవారం సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సభలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వేలాది మందికి జగనన్న ఉద్యోగాలు కల్పించారన్నారు. కొత్త స్కేలు ఇవ్వడంతో పాటు రెగ్యులర్ కూడా చేశారన్నారు. అందుచేత అందరూ అంకితభావంతో జగనన్న లక్ష్యాలు ఛేదించేలా సచివాలయ వ్యవస్థకు మంచి పేరు తేవాలన్నారు. ప్రజలకు చేరువుగా వుంటూ ప్రభుత్వానికి ప్రశంసలు అందేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపాల్టీ పరిధిలో రెగ్యులర్ అయిన 189 మందికి జీవో కాపీని ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం సియం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్, ఇన్‌చార్జ్ డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో అనిల్, వైసిపి నేతలు జనిగర్ల మహేంద్ర యాదవ్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, నాయుడు రాంప్రసాద్, పందిటి కామరాజు, మండలి వెంకట కృష్ణారావు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కుందుర్తి సోదరులు, సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, ఏగూరి చినపుల్లయ్య, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్సు గల్లంతు



**కోవూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వినూత్న పథకాలతో రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్సు గల్లంతు అవుతుందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ రామచంద్రాపురం కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు నాయుడు అలవికాని హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా పోయారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రజానీకం రానున్న ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని నిర్ణయించారన్నారు. తప్పనిసరిగా ప్రజల ఆశీస్సులతో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**– ఎమ్మెల్యే నిధులు 2 కోట్లు** నియోజకవర్గంలోని ప్రతి ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కోటా కింద 2 కోట్ల నిధులు మంజూరు చేశారని, వాటిని నియోజకవర్గంలోని 5 మండలాలకు ఒక్కో మండలానికి 40 లక్షల మేర నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి ముఖ్యమంత్రి 20 లక్షల మేర నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గంగవరం గ్రామ పంచాయతీలో ఈ 20 లక్షలతో సైడు కాలువ నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ ఎస్ నరసింహులురెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, ఉపసర్పంచ్ జి. మోషా, ఎంపీటీసీ సభ్యురాలు సుమిత్రమ్మ, జుబేర్ బాషా, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## ఎక్సైజ్ వాహనాల వేలం పాటలో 64,960 నగదు




**కావలి, ఆగస్టు 17 ప్రభాతవార్త** ఎక్సైజ్ శాఖ దాడులలో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు బుధవారం కావలి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నాలుగు ద్విచక్రవాహనాలు, మూడు సైకిళ్లను కొనుగోలు చేశారు.64 వేల960 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది.ఈవేలం పాటలో సెబ్ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ ఎస్.రవికుమార్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్.కృష్ణ కిషోర్‌రెడ్డి, కావలి సెబ్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు, ఇందుకూరుపేట ఇన్స్‌పెక్టర్ వి.అశోక్‌కుమార్, నెల్లూరు డిటిఎఫ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్‌రావు, సెబ్ సిబ్బం ది పాల్గొన్నారు. ఈ వేలం పాటలో సీజ్ చేసిన 28 వాహనాలకు పాట నిర్వహించారు. అయితే నాలుగు ద్విచక్రవాహనాలు, మూడు సైకిళ్లను మాత్రమే వేలంలో పాడుకున్నారు.

## మద్రాస్ బస్టాండ్ చిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఈ నెల 22న విడుదల కాబోతున్న మద్రాస్ బస్టాండ్ చిత్రం సంబంధించిన పోస్టర్‌ను బుధవారం సాయంత్రం మేయర్ చాంబర్‌లో మేయర్ స్రవంతి జయవర్ధన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు ఆర్టిస్ట్‌లతో నెల్లూరులోనే నిర్మించిన ఈ సినిమాను నెల్లూరు ప్రజలు ఆదరించాలని కోరారు. చిన్న సినిమాలు ప్రోత్సహించాలని, నెల్లూరులో సినిమా రంగం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ తెలిపారు. 22న విడుదలవుతున్న ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి విజయవంతం చేయాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హీరో సాయి జేమ్స్, హీరోయిన్ రేనుప్రియ, నటులు షంషుద్దీన్, నెల్లూరు శ్రీను, ప్రశాంత్‌రెడ్డి, కిషోర్, కిరణ్, డివోపి నాగేంద్ర బన్నీ, నిర్మాత రఘు మనపల్లి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమంపై వినతి



**మర్రిపాడు,ఆగస్ట్17,ప్రభాతవార్త:** ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య మంత్రితో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి , సంక్షేమం గురించి విన్నవించారు. సంగం బ్యారెజ్ ప్రారంభోత్స వం , ఆత్మకూరు ని యోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు , ప్రజల స్పందన గురించి సుదీర్ఘ్ంగా చర్చించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అందజేస్తున్న సంక్షేమ, అభివధ్ధి పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయాన్ని సిఎం దృష్టికి తెచ్చారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి పనులు, నిధులు మంజూరుకు సిఎం కు విన్నవించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.